


## వరుస ఎన్నికలతో ఖజానాపై భారం !

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 269 బుధవారం 21 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఏఐతో మెరుగైన పాలన

### ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం -ఆసక్తి కనబర్చిన రాయల్ ఫిలిప్స్

### హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ






హైదరాబాద్,**జనవరి20 (జర్నలిస్ట్ వార్త):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్య మయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక-2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంమిగతా 2లో...

# 27న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ?

### ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో ఈసీ వీడియో కాన్ఫరెన్స్

### 23 వరకు జిల్లా ఎన్నికల అధికారులతో వరుస సమావేశాలు

### నేడు ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ

### ఎన్నికలకు సిద్ధంగా ఉండండి : అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశం




**హైదరాబాద్జనవరి20 (జర్నలిస్ట్ వార్త):**
ఈ నెల 24 లేదా 27న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలకు జరగబోయే రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై ఆమె మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుర్తించిన పోలింగ్ స్టేషన్ల వారీగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్స్‌ల తరలింపునకు సంబంధించి రవాణా తదితర అంశాలపై వారికి పలు సూచనలు చేశారు.మిగతా 2లో...

# నా బాస్ నబిన్

## మోడీ చమత్కారం

### బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా

### పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ

### హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ

### వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం



న్యూఢిల్లీ,**జనవరి20 (జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూమిగతా 2లో...

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

### ఒక తరం అభివృద్ధి చెందేలా ప్రభుత్వ నిర్ణయాలు

### 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్'పై చర్చలో సీఎం చంద్రబాబు

అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయాలన్న సంకల్పంతోనే వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కుటుంబంలోని ఒక తరానికి మేలు చేయాలన్నారు. తన ఆలోచనలు ఎప్పుడూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిపైనే ఉంటాయని చెప్పారు. దావోస్ ఆర్థిక సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలతో ఆయన భేటీ అయ్యారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానంపైమిగతా 2లో...




# యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు

### ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు

### సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా రైతులను ప్రోత్సహించాలి

### ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్

### అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి

### అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశం



హైదరాబాద్,**జనవరి20 (జర్నలిస్ట్ వార్త):**
:రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న మిగతా 2లో...

# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ


### అధికారులకు మంత్రి నాదెండ్ల ఆదేశం



విజయవాడ,**జనవరి20 (జర్నలిస్ట్ వార్త):**
ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. అదే రోజు సాయంత్రానికి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధంమిగతా 2లో...

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

### ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం




హైదరాబాద్,**జనవరి20 (జర్నలిస్ట్ వార్త):** వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది.మిగతా 2లో...

# సిట్ ఎదుట 7 గంటలు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును విచారించిన అధికారులు

### నాకు సంబంధం లేదన్న మాజీమంత్రి

### ఆధారాలు ఉన్నాయి కాబట్టే పిలిచామన్న పోలీసులు

### ఉంటే ఆధారాలు చూపాలన్న హరీశ్

### ఏసీపీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు, అరెస్ట్లు

### పరిస్థితి ఉద్రిక్తం.. పలువురిని అదుపులోకి తీసుకున్న అధికారులు



హైదరాబాద్,**జనవరి20 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో ప్రకంపనలు రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావును సిట్ అధికారులు దాదాపు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. మధ్య మధ్యలో విరామమిస్తూ అధికారులు హరీశ్‌రావుకు ప్రశ్నలు సంధించగా మధ్యలో హరీశ్‌రావు సైతం సిట్ అధికారులకు మిగతా 2లో...


# తదుపరి దర్యాప్తు అవసరమా ?

### వైఎస్ వివేకా హత్య కేసు..

### సీబీఐని ప్రశ్నించిన ధర్మాసనం

### ఎవరిని విచారించాలనుకుంటున్నారో చెప్పాలని ఆదేశం

### తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా



న్యూఢిల్లీ,**జనవరి20 (జర్నలిస్ట్ వార్త):**
మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా? అనే అంశంపై సీబీఐని సుప్రీంకోర్టు స్పష్టంగా ప్రశ్నించింది. ఎవరిని కస్టడీలోకి తీసుకునిమిగతా 2లో...

# యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మినట్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.

÷ూష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఇప్పటికే 50 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా 50 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పట్టించుకోని కేంద్ర ప్రాయోజిత పథకాలను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలనుసారం ఒకొక్కటిగా పునరుద్ధరిస్తోందని, అందులో భాగంగా ఈ సంవత్సరం వివిధ పథకాల క్రింద ఇప్పటికే రూ.500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు. చ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్ లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వే రేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు. ÷ూష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సన్నాలకు బోనస్ ఇస్తున్నందున, పంటకాలానికి అనుగుణంగా వ్యవసాయశాఖ ద్వారా సన్న వడ్లలో మేలైన వంగడాలను సూచించాలని, రైతులు అట్టి రకాలను ఉత్పత్తి చేసి మంచిధర పొందేటట్లు చూడాలని అన్నారు. ధికశాతం ఖచ్చితత్వంతో శాటిలైట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంటల శాటిలైట్ మ్యాపింగ్ డేటా రావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాల పంటల శాటిలైట్ మ్యాపింగ్ తో డేటా అందించాలని, డేటా ్గ÷నైలైజ్ చేసేముందు ఒకసారి అధికారులతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని శాఖల డిపాజిట్లు ప్రైవేట్ కమర్షియల్ బ్యాంకులలో కాకుండా కో-ఆపరేటివ్ మరియు అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంకులలో చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. అందుకోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో కేంద్రం ఇచ్చిన లక్ష్యానికి రెట్టింపు ఎ÷-లాంటేషన్ జరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి అన్నారు. తక్కువ పురోగతి ఉన్న ఆయిల్ పామ్ కంపెనీలను రద్దు చేసి, వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు గాని, వేరే ఇతర కంపెనీలకు కేటాయించాలన్నారు. ఆయిల్ పామ్ కంపెనీలకు సంబంధించిన ఖాళీ ప్రదేశాలలో మోడల్ పామ్ అభివృద్ధి చేసి, ఆయిల్ పామ్ రైతుల సందర్శనార్థం ఉంచినట్లైతే, వారికి వచ్చే అనుమనాలను కూడా నివృత్తి చేసుకోవడానికి వీలు కలుగుతుందని అన్నారు. పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఏఐతో మెరుగైన పాలన

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్ట్స్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030' గురించి ప్రతినిధి బృందం వివరించింది. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే ఈ విధాన లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.

÷ఖఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్ మధ్యనున్న ప్రాంతంలో పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ తయారీ, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కొత్త లైఫ్ సైన్సెస్ విధానం, ఔషధ తయారీ వ్యూహాలు కలిసి తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు పునాది వేస్తాయని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే 2,000కు




పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు, బలమైన ఐటీ?లైఫ్ సైన్సెస్?హెల్త్ కేర్ టాలెంట్ బేస్, జీనోమ్ వ్యాలీ, 300 ఎకరాలకుపైగా విస్తరించిన మెడికల్ డివైసెస్, మెడికల్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఉన్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ వైద్య పర్యాటకానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇక్కడి ఆస్పత్రులు ఇప్పటికే క్రిటికల్ కేర్, అంబులెన్స్ సేవలు వంటి రంగాల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఏఐకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'ఇదే సరైన సమయం. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయడానికి ఇది ఉత్తమ అవకాశమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు వచ్చి.. జీనోమ్ వ్యాలీని సందర్శించాలని మంత్రి ఫిలిప్స్ నాయకత్వాన్ని ఆహ్వానించారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇప్పటికే మెడ్ ట్రానిక్, ఒలంపస్, జీఈ వంటి అగ్రశ్రేణి సంస్థల ఎంబెడెడ్ ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో తెలంగాణ చేపడుతున్న ఏఐ ఆధారిత మార్పు అత్యంత ప్రశంసనీయమని అన్నారు. తమ నెదర్లాండ్స్ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సందర్శించాలని ఆయన ఈ సందర్భంగా ఆహ్వానించారు.

# నా బాస్ నబిన్ : మోడీ చమత్కారం

(మొదటి పేజీ తరువాయి)

తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం



తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్ఠంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు.

45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపీలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# 27న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ?

(మొదటి పేజీ తరువాయి)

టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్లను మ్యాపింగ్ చేయడంపై దిశానిర్దేశం చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల కలెక్టర్లతో వీసీ నిర్వహించనున్నారు. గురువారం ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్లతో, ఈనెల 23న రంగారెడ్డి, మేడ్చల్, ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎన్నికల ఏర్పాట్లు, సన్నద్ధతపై చర్చించనున్నారు.

మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం శనివారమే లేఖ రాసింది. రిజర్వేషన్ల ప్రక్రియ వివరాలను సమర్పించిన నేపథ్యంలో ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నట్టు ఎన్ఈసీకి తెలిపింది. అన్ని జిల్లాల కలెక్టర్లు సమర్పించిన కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మెన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్ సభ్యుల గెజిట్‌లను ప్రభుత్వం ఎస్ఈసీకి పంపింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. దీనికి సంబంధించి తీవ్ర కసరత్తు చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు లాటరీ విధానంలో రిజర్వేషన్లను పూర్తి చేసింది. ప్రభుత్వ అభ్యర్థన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీలు, 2,996 వార్డులకు రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహిం చేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాల పరిధిలోని జోనల్ ఆఫీసర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు(ఆర్వోలు) అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏఆర్వోలు), కౌంటింగ్ సిబ్బందికి బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఏసీ గార్డ్స్‌లో గల సీడీఎంఏ కార్యాలయంలో టీవోటీలు శిక్షణ ఇస్తారు. వీరికి ఈ నెల 19న ఎంవోటీలు (మాస్టర్స్ ఆఫ్ ట్రైనర్స్) శిక్షణ నిర్వహించిన విషయం విదితమే.రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సూత్రప్రాయంగా అంగీకరించింది. యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై ఇద్దరూ చర్చించారు. యూఏఈకి చెందిన దాదాపు 40 సంస్థలు రాష్ట్రంలో తమ వాణిజ్యాన్ని నిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఆహార భద్రత, లాజిస్టిక్, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదక విద్యుత్తు, పర్యాటకం, మౌలిక వసతుల కల్పన రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. యూఏఈకి చెందిన షరీఫ్ గ్రూప్ ఏపీలో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపైనా చర్చలు జరిగాయి. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్, డీపీ వరల్డ్‌తో కలసి రాష్ట్రంలో భారీ పోర్టు టెర్మినల్, లాజిస్టిక్స్, మౌలిక వసతుల అభివృద్ధి, ఏడీఎన్ఓసీ సంస్థ ద్వారా ఫ్లోటింగ్ స్టోరేజీ, విశాఖలో లులూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణంపైనా చర్చించారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్చ జరిగింది. భారతదేశం ఇప్పుడు ఉత్పత్తి రంగం వైపు చూస్తోందని, దానిని అందిపుచ్చుకునే దిశగా ఈ సరికొత్త విధానం తెచ్చామని చంద్రబాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామికవేత్తలు కావాలనుకునేవారికి మార్గనిర్దేశం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఎంఎ స్ఎంఈలను ప్రోత్సహించడం ద్వారా లోకల్ బ్రాండ్లకు మద్దతుగా ఉంటున్నామని చెప్పారు. గతేడాది మహిళా దినోత్సవం నాడు లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను చేస్తామని ప్రకటించామని, విడతల వారీగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేస్తామని చెప్పారు.

"నైపుణ్యం ఉన్న మానవ వనరులను కంపెనీలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇలా చేయగలిగితేనే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజలు కూడా అభివృద్ధి సాధిస్తారు. ఎన్నో రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగాక ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు బ్రాండింగ్‌నూ మార్కెట్ చేయడం అత్యవసరం. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకూ బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని సీఎం అన్నారు.

# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ

(మొదటి పేజీ తరువాయి)

కావాలని.. రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని.. అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. 'రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.

# సిట్ ఎదుట 7 గంటలు

(మొదటి పేజీ తరువాయి)

రివర్స్ ప్రశ్నలు వేసినట్టు తెలుస్తోంది. ఒకవైపు హరీశ్‌రావును ప్రశ్నించే ప్రక్రియ జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో కొనసాగుతుండగా.. వెలుపల భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు హరీశ్‌రావుకు మద్దతుగా చేసిన నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. కార్యాల యం వైపు దూసుకొస్తున్న కార్యకర్తలను సాయుధ పోలీసులు పలుమార్లు వెనక్కి నెట్టేయడం, వినకు ండా తోసుకు వచ్చినవారిని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించడం వంటి చర్యలు పలుమార్లు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో అందరి దృష్టినీ ఆకర్షించిన హరీశ్‌రావు విచారణ అంకం వివరాల్లోకి వెళ్తే.. ఫోన్‌ట్యాపింగ్ కేసులో సిట్ ఇచ్చిన నోటీసు మేరకు హరీశ్‌రావు.. ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అనుచరులు వెంట రాగా మొదట బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు కార్యకర్తలు, నాయకులతో మాట్లాడిన హరీశ్‌రావు తిరిగి జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి ఉదయం 11 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. వెలుపల వేచి ఉన్న మీడియా ప్రతినిధులకు అభివాదాలు తెలుపుతూ రాజకీయ కక్షతోనే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకే సిట్ అధికారులు తనను పిలిచారనీ, ఇదంతా ఒక డ్రామా అంటూ ఏసీపీ కార్యాలయంలోకి వెళ్లారు. లోపల హరీశ్‌రావు కోసం వేచి ఉన్న సిట్ అధికారులు నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజరు కుమార్, మహేశ్వరం డీసీపీ నారాయణ్‌రెడ్డి, గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ కమాండెంట్ రవీందర్, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి విచారణను ప్రారంభించారు.

హరీశ్‌రావును మొదట ఎందుకు పిలిపించినట్టో కారణాలు తెలిపిన అధికారులు.. అనంతరం ప్రశ్నించడం మొదలు పెట్టారు. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటి వరకు తాము విచారించిన అధికారులు మీ పేరునే చాలా సందర్భాల్లో బయటపెట్టారు. ఇందులో మీ పాత్ర ఎంత అని ప్రశ్నించగా.. అందుకు మీ వద్ద ఉన్న ఆధారాలు ఏంటనీ హరీశ్‌రావు ఎదురు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఓ ప్రయివేటు న్యూస్ ఛానెల్ సీఈఓ శ్రవణ్‌రావులు చాలా సార్లు మీరిచ్చిన ఆదేశాలు, పంపిన ఫోన్ నెంబర్లు, తెలిపిన పేర్ల ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిపి, సమాచారాన్ని మీకు పంపినట్టు తెలిపారని సిట్ అధికారులు తెలపగా .. తాను హౌం మంత్రిని కాదనీ, తనకు ఈ విషయంతో సంబంధం లేదని హరీశ్‌రావు సమాధానం ఇచ్చినట్టు సమాచారం. శ్రవణ్‌రావు ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి సేకరించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలోని భవనంలో అమర్చి ట్యాపింగ్ వ్యవహారాన్ని జరపడం వెనక మీ హస్తం ఉందంట కదా అనే ప్రశ్నకుడ అనేక మంది అనేక విషయాలు చెప్తుంటారు, వాటన్నిటినీ నమ్మేస్తామా అంటూ హరీశ్‌రావు సమాధానమిచ్చినట్టు తెలుస్తోంది. ప్రశ్నల పరంపరను అధికారులు కొనసాగించగా.. నాకు సంబంధం లేనివి, నేను తలదూర్చని, నాకు తెలియని ప్రశ్నలు వేస్తే ఎలా అంటూ హరీశ్‌రావు ఎదురు ప్రశ్నించినట్టు సమాచారం. శ్రవణ్‌రావు, ప్రభాకర్‌రావుతో పాటు తాము ఇది వరకు అరెస్ట్ చేసి ప్రశ్నించిన అధికారులతో హరీశ్‌రావు పలుమార్లు మాట్లాడిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయనీ, ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంతో పాటు అంతకముందు జరిగిన ఉప ఎన్నికల సందర్భంలో సదరు అధికారులతో పలుమార్లు మాట్లాడిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని సిట్ అధికారులు సూటిగా ప్రశ్నించగాడ కొన్ని సందర్భాల్లో మాట్లాడుతూ ఉంటాం, అంత మాత్రానా తప్పు చేసినట్టా అని కూడా హరీశ్‌రావు అధికారులకు చెప్పినట్టు తెలిసింది. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అప్పటి డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లను ఎందుకు మీరు ప్రశ్నించరని కూడా హరీశ్‌రావు సిట్ అధికారులను నిలదీసినట్టు సమాచారం.

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

(మొదటి పేజీ తరువాయి)

వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

# తదుపరి దర్యాప్తు అవసరమా ?

(మొదటి పేజీ తరువాయి)

విచారించాలనుకుంటున్నారో, ఏయే అంశాలపై మరింత విచారణ అవసరమో వివరంగా తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం కేసు విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.

వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు ట్రయల్ కోర్టును ఆశ్రయించినప్పటికీ, తమ పిటిషన్‌లో ప్రస్తావించిన కీలక అంశాలను పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదని ఆయన తెలిపారు. పిటిషన్‌లో లేని అంశాల ఆధారంగా పరిమిత స్థాయిలో మాత్రమే పాక్షిక దర్యాప్తుకు అనుమతిచ్చారని, ఇది న్యాయసమ్మతం కాదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, కేసులో ఇంకా దర్యాప్తు అవసరమా అనే విషయంపై సీబీఐ స్పష్టత ఇవ్వాలని కోరింది. దీనిపై సీబీఐ తరఫు న్యాయవాది స్పందిస్తూ, దర్యాప్తు అధికారితో చర్చించి పూర్తి వివరాలు సమర్పించేందుకు రెండు వారాల గడువు కావాలని తెలిపారు. దీంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# మున్సిపల్ ఎలక్షన్ లో ఎస్టీలకు తీవ్ర అన్యాయం

## -ఎస్టి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్.



**రాయపర్తి/జనవరి 20(జర్నలిస్ట్ వార్త):**మున్సిపల్ ఎన్నికల్లో ఎస్టీ లకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్యా సురేందర్ రాథోడ్ నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 2,996 మున్సిపల్ వార్డులు ఉన్నాయి. ఎస్టీలకు 10% హక్కు ఉన్నప్పటికీ, రావాల్సిన సుమారు 300 వార్డుల స్థానంలో తీవ్ర అన్యాయం చేస్తూ కేవలం 175 వార్డులు మాత్రమే కేటాయించి 125 స్థానాలకు అన్యాయం చేశారనీ అన్నారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు రావాల్సిన కనీసం 12 చైర్మన్ పోస్టుల స్థానంలో కేవలం 5 చైర్మన్ పోస్టులు మాత్రమే ఇచ్చి, మిగిలిన 7 మున్సిపాలిటీ చైర్మన్ స్థానాల్లో ఎస్టీలకు అన్యాయం చేశారని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 27 కార్పొరేషన్లలో ఒక్కో కార్పొరేషన్‌కు కనీసం ఒక ఎస్టీ కార్పొరేటర్ అనుకున్న, మొత్తం సుమారు 30 మంది ఎస్టీ కార్పొరేటర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జీహెచ్ఎంసీని 300 డివిజన్లకు విస్తరించిన తర్వాత కూడా కేవలం 5 ఎస్టీ కార్పొరేటర్ స్థానాలు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయానికి పరాకాష్ఠ అని, జీహెచ్ఎంసీ హైదరాబాద్‌లో 300 స్థానాల్లో కేవలం 1% మాత్రమే ఎస్టీలకు కేటాయించారని తెలిపారు. పేపర్లు మాత్రం 2011 జనగణన ప్రకారం అని చెబుతూ, ప్రాక్టికల్‌గా మాత్రం ఒక శాతం కూడా లేని కేటాయింపుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీలపై స్పష్టమైన వివక్ష చూపిస్తున్నారని, ఎస్టిలకు కేసీఆర్ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చి 10%శాతం రిజర్వేషన్ అమలు చేసిందని తెలిపారు.

ఎస్టీ ఓట్లతోని గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీలకు అన్యాయం చేస్తుందని 10% రిజర్వేషన్ కల్పించాకే మున్సిపల్ ఎన్నికలు వెళ్లాలని తెలిపారు. లేని పక్షంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# మేడారంకు స్టేషన్ ఘన్ పూర్ నుండి బస్సు సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలి




**స్టేషన్ ఘన్ పూర్/జనవరి 20( జర్నలిస్ట్ వార్త) :**
జనగామ డిపోకు సంబంధించిన ఆర్టీసీ బస్సులు స్టేషన్ ఘన్పూర్ నుండి మేడారంకు నడపనున్న సందర్భంగా ఆర్టీసీ బస్సుసౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని జనగామడిపోమేనేజర్ ఎస్ స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా జనగామ డిపో మేనే జర్ ఎస్ స్వాతి మాట్లాడుతూ మున్సిపల్ కమిష నర్ రాధాకృష్ణ, పోలీస్ వారిక విజ్ఞాపన మేరకు జనగామ డిపో సేఫ్టీ వార్డెన్ కుర్ర సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్ పూర్ నుండి మేడారం కు బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, స్టేషన్ ఘన్పూర్ పై ప్రత్యేక దృష్టి సారించి భక్తుల సౌక ర్యార్థం ఎన్ని బస్సులైనా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, భక్తులు ఈఅవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సు లో ప్రయాణం సురక్షితమని, బస్సులు తల్లి గద్దెల వరకు వెళ్తాయని, కావునభక్తులందరూ మేడారాని కి ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో జనగామ డిపో మేనేజర్ ఎస్ స్వాతి, జనగామ డిపో సేఫ్టీ వార్డెన్ కుర్ర సురేందర్ గౌడ్, ఘన్పూర్ బస్టాండ్ కంట్రోలర్ ఈ ఎస్ బాబు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు కృష్ణంరాజు శ్యామల దేవిని కలిసిన టిడిపి నాయకులు



**మధిర/జనవరి20(జర్నలిస్ట్ వార్త);** పట్టణం దెందుకూరు లో యూకే, ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన , కృష్ణంరాజు శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద, స్పెషాలిటీ వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాలడుగు కృష్ణ ప్రసాద్, టిడిపి నాయకురాలు రాజరాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# గట్టమ్మ తల్లిని దర్శించుకున్న కడియం కుటుంబం



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి 20( జర్నలిస్ట్ వార్త ) :**
ములుగు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి గట్టమ్మ తల్లిని మంగళవారం స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో, పూజారులు ఎంపి, ఎమ్మెల్యేకి ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, స్వామి నాయక్,తదితర ప్రజా ప్రతినిధులు, స్థాని క అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**రాయపర్తి/జనవరి 20(జర్నలిస్ట్ వార్త):**రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొండూరు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు,పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన జిట్టబోయిన చిన్న సోమయ్య ఈనెల 19వ తేదీన తన బైక్ పై తన చిన్న కుమారుడు నవీన్ తో కలిసి తన వ్యవసాయ పొలానికి పని పై వెళ్ళాడు. తిరిగి రాత్రి 9 గంటల సమయంలో తిరిగి తన బైకును నడుపుకుంటూ వస్తున్న క్రమంలో రాయిని యాకయ్య భావి వద్దకు రాగానే ఎదురుగా ట్రాక్టర్ అతివేగంగా కనీలు వేసుకొని వస్తుండగా సోమయ్య ఆ ట్రాక్టర్ ను తప్పించబోయి ట్రాక్టర్ ట్రాలీలో వెనకాల ఉన్న కనీలు తగిలి కుడి భుజానికి,మెడకు తీవ్ర గాయాలయ్యాయి. వెనుకాలే వస్తున్న సోమయ్య అన్న కుమారస్వామి అతని చిన్న కుమారుడు నవీన్ లు ఇది గమనించి వెంటనే సోమయ్యను 108 అంబులెన్స్ ద్వారా హన్మకొండలోని శ్రీనివాస ఫినాకిల్ హాస్పిటల్ కు తరలించారు. హాస్పిటల్ డాక్టర్ల సూచన మేరకు వరంగల్ లోని ఎంజీఎం కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సోమయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని పెద్ద కుమారుడు శ్యాంసుందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు

# స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పోరుకు జనసేన సిద్ధం

## .జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వీ



**స్టేషన్ ఘన్పూర్/జనవరి 20 (జర్నలిస్ట్ వార్త) :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేనపార్టీ పోటీ చేస్తుందని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ తెలిపారు. డివిజన్ కేంద్రంలో మంగళ వారం జనసైనికులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి పార్టీ మున్సిపల్ ఎన్నికల ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మాదిరెడ్డి దామోదర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లా డతూ మున్సిపాలిటీలో అన్నీ స్థానాల్లో జనసేన పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గెలుపే లక్ష్యంగా జనసైనికులు బరిలోఉంటారని పేర్కొన్నారు. స్థాని కంగా జనసేన ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. విద్యావంతులైన యువతకు ప్రాధాన్యత ఇస్తూ బరిలో ఉంటామని తెలిపారు. మున్సిపల్ ఎన్నిక ల్లో జండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి రహిత పాలన జరగాలంటే యువతను గెలిపించాలని ఓటర్లను కోరారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రతిఇంటికి చేరేలా జనసైని కులు పని చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో నియోజకవర్గంలోని విద్యావంతులు, సామాజిక సేవకులు పార్టీలో చేరబోతునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రజాక్,కొంగరి రవితేజ, భాషబోయిన సమ్మయ్య,అక్కనపల్లి సాయి, మునిగాల పవన్, శెట్టి రాజేష్, వెంకట్, రాకేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా స్వామివారి మాస కల్యాణం

## .ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్/జనవరి 20 (జర్నలిస్ట్ వార్త) :**
చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలోమంగళ వారంపురస్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మా లతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా శ్రవణనక్షత్ర ము సుదర్శన హోమము స్వామివారి మాస కల్యాణం అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వ హించడం జరిగింది,ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు - కిరణ్మయి దంపతు లు516 రూపాయలు చెల్లించి అష్టదళ పాదపద్మా రాధన సేవలోపాల్గొని పూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కుని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఈకార్య క్రమంలో జూనియర్ అసిస్టెంట్ కే మోహన్,ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికా ర్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్,మహేష్,కృష్ణ,అన్నప్రసాదదాతలు పేర్ని నర్సింహాశర్మ - వెంకటసూర్యమణి, పేర్ని లక్ష్మణ్ రావుశర్మ-ప్రభావతీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కె సూపర్ మినిమార్ట్ లక్కిడ్రా విజేతకు కలర్ టీవీ బహుకరణ




**వేలేరు/జనవరి20(జర్నలిస్ట్ వార్త);**
వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని ఆర్ కె సూపర్ మినిమార్ట్ అధినేత రవీందర్ కొయ్యడ ఆధ్వర్యంలో మంగళవారం మినిమర్ట్ యందు నిర్వహించిన లక్కి డ్రా విజేతకు బహుమతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి హాజరై విజేత కోడూరి మనోజ్ కుమార్ కు ఐ వ కంపెనీకి చెందిన 32 ఇంచుల కలర్ టీవీ ని అందించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ కె సూపర్ మిని మార్ట్ వారు సంక్రాతి పర్వదినం సందర్బంగా వినియోగదారులు నిత్యావసర సరుకులు 1500/రూపాయల కొనుగోలు పై ఒక కూపన్ కేటాయించగా దాదాపుగా 500/మంది వినియోగదారులు కొనుగోలు చేయగా నేడు లక్కి డ్రా తీయగా వేలేరు మండల కేంద్రానికి చెందిన కోడూరి మనోజ్ కుమార్ కు 32 ఇంచుల స్మార్ట్ కలర్ టీవీ ని గెలుచుకోగా అతనికి అందిచడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి సంపత్,పోతరబోయిన వెంకన్న, తాళ్ల కోటేశ్వర్, మునిగిడుప కేదారి,మొగిలిచర్ల సుదర్శన్, కోడూరి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ లో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉంది

## .మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య




**స్టేషన్ ఘన్ పూర్/జనవరి 20(జర్నలిస్ట్ వార్త) :**
స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ లో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉందని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ దమ్ముంటే ఇప్పుడు డైరెక్టర్ గా పార్టీ గుర్తులపై కోట్లాడుతడమని, నీకు దమ్ము, దైర్యం ఉంటే సిద్దంగాఉండాలని అన్నారు. 2004 నుండు2023 వరకు ప్రోటోకాల్ లేనినాయకుడు మంత్రిగా ఉన్న పుడు ఏమన్నా చేస్తే చేయొచ్చుకానీ చెప్పుకోదగ్గ పనులు ఏమీలేవనిఅన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఘనపూర్ అభివృద్ధి చెందిందని, రాజకీయ భవిష్యత్ ను పణంగా పెట్టి జనగాం జిల్లా సాధిం చానని అన్నారు. ఒక్కో వార్డుకు బిఆర్ఎస్ నుండి 4నుండి6 వరకు ఆశావహులు ఉన్నారని,గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని పార్టీ నిర్ణయించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర రాజకీ యాలు బంద్ చేయలని,ఇచ్చిన హామీలపై పోకస్ పెట్టలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వర కు వేటాడుతామని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నా రు.

# సాంస్కృతిక సారధిలో వెంటనే ఉద్యోగాలు కల్పించాలి

## తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం డిమాండ్








**ధర్మసాగర్ /హనుమకొండ బ్యూరో జనవరి 20 (జర్నలిస్ట్ వార్త);**
తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధిలో ఉద్యమ కళాకారులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో నిర్వహించిన కార్యక్రమంలో కళాకారులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ గళాన్ని వినిపించారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులను ప్రభుత్వం విస్మరించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలో పాటలు, నాటకాలు, కళా ప్రదర్శనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన తమకు ఇప్పటికీ సరైన గుర్తింపు, ఉపాధి కల్పించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సాంస్కృతిక సారధి సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, అర్హులైన ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం నాయకులు, కొట్టే రమేష్ నక్క సుమన్ ఆరూరి పూలమ్మ పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# 23న కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు



దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము,కొత్తకొండ.
మం॥ భీమదేవరపల్లి, జి॥ హనుమకొండ - 505471
Email : sriveerabhadraswamydevastanam@gmail.com

శ్రీ పి. కిషన్ రావు
కార్యనిర్వహణాధికారి

లేఖ నెం. SVBST/HUNDI/2026 తేది. 20-01-2026

హుండీ లెక్కింపు ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మరియు భక్తులకు తెలియచేయునది ఏమనగా । శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానము, కొత్తకొండ గ్రా॥, భీమదేవరపల్లి మం॥, హనుమకొండ జిల్లా యొక్క హుండీలు తేది.23-01-2026 శుక్రవారము ఉదయము 10.00 గం॥లకు లెక్కించుటకు నిర్ణయించనైనది.

కావున ఆసక్తిగల వారు హుండీ లెక్కింపులో పాల్గొనగలరని కోరనైనది.

కార్యనిర్వహణాధికారి
శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము
గ్రా॥ కొత్తకొండ, మం॥ భీమదేవరపల్లి,
జి॥ హనుమకొండ-505471.

దీని ప్రతి:
1) శ్రీయుత పరిశీలకులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ డివిజన్ గారి నోటీస్ బోర్డుపై అంటించుటకు పంపనైనది.
2) శ్రీయుత తహసీల్దార్ భీమదేవరపల్లి మండలం గారి నోటీస్ బోర్డుపై అంటించుటకు పంపనైనది.
3) శ్రీయుత యం.పి.డి.వో భీమదేవరపల్లి మండలం గారి నోటీస్ బోర్డుపై అంటించుటకు పంపనైనది.
4) శ్రీయుత పంచాయతి కార్యదర్శి గ్రామపంచాయతి కొత్తకొండ గారి నోటీస్ బోర్డుపై అంటించుటకు పంపనైనది.
5) శ్రీయుత స్టేషన్ హౌజ్ ఆఫీసర్, ముల్కనూర్ గారికి సదరు రోజు బందోబస్తు ఏర్పాటుచేయుట గురించి కోరనైనది.
6) శ్రీయుత యూనియన్ బ్యాంక్, కొత్తకొండ బ్రాంచ్ వారిని సదరు రోజు తమ బ్రాంచ్ సిబ్బందిని డిప్యూట్ చేయుటకు కోరనైనది.
7) శ్రీయుత ప్రింట్ మీడియా మరియు ఎల్క్ట్రానిక్ మీడియా వారికి వార్తా ప్రచురణ నిమిత్తం మరియు ఛానల్‌నందు వార్త ప్రచురణ చేయుటకు పంపనైనది.
8) సదరు దేవస్థాన కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించనైనది.

**భీమదేవరపల్లి/జనవరి20 (జర్నలిస్ట్ వార్త):** ఉత్తర తెలంగాణాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో ఈనెల18 వరకు జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కాగా 23న జాతర ఉత్సవాల ఆదాయం లెక్కించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 10 గంటలకు హుండీ లెక్కించుటకు నిర్ణయించారు. ఆసక్తి గలవారు హుండీ లెక్కింపులో పాల్గొనవలసిందిగా ఆలయ ఇవో పి. కిషన్ రావు తెలిపారు.



# బిఆర్ఎస్ దోచింది, ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఇలాగే చేస్తుందా?

## బిజెపి నేత డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి ఘర్షణాత్మక వ్యాఖ్యలు



**నర్సంపేట/జనవరి 20 (జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఘర్షణాత్మక వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, "కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల నమ్మకాన్ని దోచింది. ఇప్పుడు రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూడా ఇదే అవినీతి విధానంలో కొనసాగుతోంది. మూడు కోట్ల మంది ప్రజలు 'బంగారు తెలంగాణ' కోసం పోరాడాలని ఆశించినా, ఈ రెండు పార్టీలు ప్రభుత్వ నిధులను దోచడం తప్ప మరే పని చేయలేవు,అని వ్యాఖ్యానించారు.

వీరు అన్నారు, "ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఎన్నికల ముందు గ్రామాలన్నీ తిరుగుతూ ఇచ్చిన 6 గ్యారంటీలు మరియు 420 హామీల గురించి ప్రజలకు ఏమి చెప్పారు? ఇప్పటికీ ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారు?"డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు, "పెద్ద వారసత్వం ఉన్న ఆధారాలు మన దగ్గర ఉన్నాయి. అయినప్పటికీ ఎందుకు లీగల్ గా ప్రొసీడ్ అవ్వడం లేదు? కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శ నిజమా కాదా చెప్పకుండా ఇతరుల పై విమర్శలు చేస్తున్నారు. స్పష్టంగా చెప్పాలంటే, బిఆర్ఎస్ గతంలో ప్రజలను దోచింది ఇప్పుడు అదే విధంగా కాంగ్రెస్ కూడా ఇలాగే కొనసాగుతోంది,అని తెలిపారు.వీరు ప్రజలను బిజెపి పార్టీకి మద్దతు ఇచ్చి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి, మల్యాల వినయ్ కుమార్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, మరియు అనేక జిల్లా, పట్టణ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మధిరలో ఉచిత మెగా షుగర్ చికిత్స శిబిరం ప్రారంభం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరు





**మధిర/జనవరి 20(జర్నలిస్ట్ వార్త);** షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం అందించే ప్రత్యేక అవకాశం మధిర పట్టణంలోని దెందుకూరులో ఏర్పడింది. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని యూకే, ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించింది.


డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, "షుగర్ వ్యాధిగ్రస్తులలో కాళ్లకు సంబంధించిన సమస్యలు చాలా సార్లు రోగులకు తెలియకుండానే ఉంటాయి. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ ద్వారా పరీక్షలు చేయించుకుని, ముందే జాగ్రత్తలు తీసుకోవడం కోసం ఇది గొప్ప అవకాశం," అన్నారు. కథానాయకుడు కృష్ణరాజు జయంతి సందర్భంగా, ఆయన కుటుంబ సభ్యులు పేదలకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. సినీ నటుడు కృష్ణరాజు కుటుంబంతో తమ కుటుంబానికి స్నేహ బంధం ఉందని, కృష్ణరాజు కూతురు ప్రసీద పేదలకు మెడికల్ సేవలు అందించమని కోరడం వల్ల లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు నేరుగా మధిరకు వచ్చి ఉచిత సేవలు అందించడం ఆకర్షణీయమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

యూకే ప్రసిద్ధ డాక్టర్ వేణు నేరుగా మధిరకు వచ్చి సేవలందించడం ప్రజలకు ప్రత్యేక అవకాశమని, లండన్‌లో చికిత్సకు ఎక్కువ ఖర్చు పడుతుందన్న దాన్ని తీరుస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, సూర్య విక్రమాదిత్య, కృష్ణరాజు శ్యామలాదేవి, కృష్ణరాజు కూతురు ప్రసీద, స్పెషాలిటీ వైద్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**వర్ధన్నపేట/జనవరి20(జర్నలిస్ట్ వార్త):** కల్లు గీత కార్మిక సంఘం వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కల్లుగీతా కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో కల్లుగీతా కార్మిక సంఘం వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేజీకేఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు పులి సోమయ్య గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూర్యయ్య గౌడ్, పర్వతగిరి మండల అధ్యక్షులు సతీష్ గౌడ్, రాయపర్తి మండల అధ్యక్షులు సంపత్ గౌడ్ హాజరై ముందుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్,జిల్లా గౌరవ సలహాదారులు, వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి సట్ల సూర్యయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కల్లుగీత కార్మికులకు రూ.4 వేలు పింఛన్, ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో

వర్ధన్నపేట మండల అధ్యక్షులు జనగాం యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సట్ల సూర్య గౌడ్,గౌరవ అధ్యక్షులు సుదగాని లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు మెరుగు రాజయ్య గౌడ్, మండల సహాయ కార్యదర్శిలు బుర్ర అశోక్ గౌడ్, మడత ప్రశాంత్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మడ్డి సుధాకర్ గౌడ్, బూర సంపత్ గౌడ్, సట్ల వెంకటరావు నరసయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు సేవలు

## - మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట/జనవరి 20: (జర్నలిస్ట్ వార్త)** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు అహర్నిశలు శ్రమిస్తున్నారని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు కే.ఆర్. నాగరాజు అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం రెండు సంవత్సరాల్లోనే సీఎం ఆర్ఎఫ్ కింద బాధితులకు ఆర్థిక సాయం అందించడం, రైతులపై జరిగిన అన్యాయాలను అసెంబ్లీలో లేవనెత్తడం, అవినీతి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం వంటి అనేక ప్రజా సమస్యలపై ఆయన పోరాటం చేశారని తెలిపారు.పర్వతగిరి రిజర్వాయర్ అవినీతి, పెరుమాండ్లగూడెం రైతులపై జరిగిన దాడులు, గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలన్న డిమాండ్, ఎస్ఆర్ఎస్‌పీ కెనాల్స్ నుంచి పిల్లకాలువల ఏర్పాటు వంటి అంశాలపై ఎమ్మెల్యే అసెంబ్లీలో గళమెత్తారని చెప్పారు. వలస కార్మికుడి మృతిపై స్పందించి స్వంత ఖర్చుతో ఆర్థిక సాయం అందించడం, ఎన్‌కౌంటర్‌లో మరణించిన అంగరక్షకుడి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించడం ఆయన మానవత్వానికి నిదర్శనమన్నారు.

రెండు సంవత్సరాల పాలనలోనే ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తిస్తున్నారని నరుకుడు వెంకటయ్య తెలిపారు.

# ప్రతిరోజూ 150 మందికి ఉచిత అల్పాహారం

## సత్తుపల్లి "మీల్స్ ఆన్ వీల్స్" 800వ రోజు ఘనంగా





**సత్తుపల్లి / జనవరి 20: (జర్నలిస్ట్ వార్త);** సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడిపే ప్రతిరోజూ అల్పాహార కార్యక్రమం "మీల్స్ ఆన్ వీల్స్" మంగళవారం 800వ రోజు ఘనంగా దాటింది. ఈ కార్యక్రమం కింద ప్రతి రోజు ఉదయం 7:30 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ సెంటర్‌ల్లో 150 మందికి అల్పాహారం అందించబడుతుంది.ఈ ప్రత్యేక కార్యక్రమానికి సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే.ఎన్. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా, దాతగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, క్రమం తప్పకుండా, సమయపాలన పాటిస్తూ అల్పాహారం వడ్డించడం అత్యంత ప్రశంసనీయమైనది. కేపీఆర్ గౌతమ్ స్కూల్లో వండించిన ఆహారాన్ని ప్రత్యేక వాహనాల్లో రోగులు, నిరుపేదలు, యాచకులకు సమయానికి అందించడం విశేషం" అని తెలిపారు.సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్, మందపాటి ప్రభాకర్ రెడ్డి తెలిపారు, "దాతల సహకారంతో ఈ సేవ కొనసాగుతుంది. నిరుపేదల ఆకలి మంటలు తగ్గించడమే మా ప్రధాన లక్ష్యం" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘ (ట్రస్మా) అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ బాధ్యులు కొత్తూరు సత్యనారాయణ, దొడ్డ కృష్ణయ్య, చెన్నారెడ్డి, పెనుగొండ రమేష్, రమణ, సలీం, శ్రీను, వలి, యూనిస్, పాషా తదితరులు పాల్గొన్నారు.లైన్స్ క్లబ్ ఈ విధమైన సేవల ద్వారా సమాజంలోని నిరుపేదలు, రోగులు, వృద్ధులు లభించే అల్పాహారాన్ని నిరంతరం అందిస్తూ వస్తున్నాయి, ఇది స్థానికుల మధ్య ప్రశంసనీయంగా నిలిచింది.

# ఖాతాదారులు ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేయాలి



**తల్లాడ/జనవరి20(జర్నలిస్ట్ వార్త);** జిల్లా సహకార సొసైటీ బ్యాంక్ (డిసిసిబి) ఖాతాదారులు బ్యాంక్ అందిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డిసిసిబి నాబార్డు డిడిఎం సుజిత్ కుమార్ సూచించారు.మంగళవారం తల్లాడ డిసిసిబి బ్యాంకు ఎదుట నిర్వహించిన ఇన్సూరెన్స్, లావాదేవీలు మరియు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రతి ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డులు వంటి పథకాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.సుజిత్ కుమార్ అన్నారు, ఈ ఇన్సూరెన్స్ పథకాల ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా ప్రయోజనం అందుతుందన్నారు. అలాగే, రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లింపు చేయడం అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ డిసిసిబి మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ ఉషా, ఎఫ్ఎల్‌సి మురళి మోహన్ రావు, స్థానిక మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం: కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థుల అప్లికేషన్లు టీపీసీసీ జనరల్ సెక్రటరీ స్వీకరణ



**కొత్తగూడెం/జనవరి 20 (జర్నలిస్ట్ వార్త;)** కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల కోసం టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు జిల్లా పార్టీ కార్యాలయంలో అప్లికేషన్లను స్వీకరించారు.పార్టీ జెండాను ఎన్నో సంవత్సరాలుగా మోసిన మరియు ఒక్క అవకాశం దొరుకితే కార్పొరేటర్‌గా గెలుస్తామంటూ అనేక కాంగ్రెస్ డివిజన్ నాయకులు అప్లికేషన్లు సమర్పించారు. నాగా సీతారాములు అభ్యర్థులని అర్హత ప్రమాణాల మేరకు పరిశీలించి, అవసరమైతే పార్టీ బి ఫారం ఇస్తారని తెలిపారు.అదేవిధంగా, కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టంగా పని చేయాలని, అధిష్టానం ద్వారా సర్వే ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. పేదలకు కోసం ప్రజా ప్రభుత్వంలో తీసుకొచ్చిన పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వరకు చేరుస్తామని సూచించారు.

# నల్లబెల్లిలో ప్రజాబాట

## విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించిన ఏఈ తరుణ్





**వర్ధన్నపేట/జనవరి 20 (జర్నలిస్ట్ వార్త);** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో మంగళవారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఏఈ (ఏబీ) బీ.తరుణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు ఎలా జరుగుతాయో, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న బ్రోకెన్ పోల్స్, మిడిల్ పోల్స్, వదులుగా ఉన్న విద్యుత్ వైర్లు తదితర ప్రమాదకర పరిస్థితులను గుర్తించి, అవి ప్రజలకు ప్రమాదంగా మారకుండా తక్షణమే సరిచేస్తామని తెలిపారు.ప్రజలు విద్యుత్ సంబంధిత సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, పూర్వ ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు ఫోర్మన్ ఎల్.రమణారెడ్డి, లైన్మెన్లు డి.లక్ష్మణ్, కె.ఐలయ్య, జేఎల్ఎం ఎం.ప్రవీణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యసభలో పలు బిల్లులు పెండింగ్

## జనాభా నియంత్రణ సహా 19 బిల్లుకు దక్కని మోక్షం

న్యూఢిల్లీ, **జనవరి20 (జర్నలిస్ట్ వార్త):** రాజ్యసభలో 19 ప్రభుత్వ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 1992 నాటి జనాభా నియంత్రణకు సంబంధించిన బిల్లు కూడా ఉంది. రాజ్యసభ అనేది శాశ్వత సభ, ఇది ఎప్పటికీ రద్దు చేయబడదు. దాని సభ్యులలో మూడింట ఒక వంతు మంది ప్రతి రెండేళ్లకు పదవీ విరమణ చేస్తారు. లోక్‌సభ లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు సభ రద్దయితే, అవి కూడా రద్దవుతాయి. రాజ్యసభలో పెం డింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడూ రద్దు కావు. రాజ్యసభ బులెటిన్ ప్రకారం.. ప్రస్తుతం 19 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో పురాతనమైనది రాజ్యాంగ (79 సవరణ) బిల్లు-1992. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబ నియమాన్ని ప్రభుత్వం ప్రోత్సహిం చాలని, ప్రాథమిక విధుల్లో చిన్న కుటుంబ నియమాన్ని ప్రోత్సహించడం, స్వీకరించడం చేర్చాలని ప్రభుత్వ విధాన నిర్దేశక సూత్రాలను సవరించాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే ఎంపి లేదా ఎమ్మెల్యేను అనర్హులుగా ప్రకటించాలని కూడా ఇది ప్రతిపాదించింది. పెండింగ్ బిల్లుల్లో ఢిల్లీ అద్దె (సవరణ) బిల్లు-1997 కూడా ఉంది. ఇది అ÷-దదె నియంత్రణ చట్టాలను ఆధునీకరించడానికి ఉద్దేశించిన ఢిల్లీ అ÷-దదె చట్టం-1995ను సవరించడానికి ఉద్దేశించబడింది. కానీ అద్దెదారులు, భూస్వామి సమూహాల నుండి గణనీయమైన వ్యతిరేకతను ఎదుర్కొంది. ప్రభుత్వం సీడ్



బిల్లు-2025 తీసుకు రావడానికి ప్రయత్నిస్తుండగా, పెండింగ్ బిల్లుల్లో సీడ్స్ బిల్లు-2004 ఉంది. ఇది అమ్మకం, దిగుమతి, ఎగుమతి కోసం విత్తనాల నాణ్యతను నియంత్రించడం, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన అంతర్రాష్ట్ర వలస కార్మికుల (ఉపాధి నియంత్రణ, సేవా పరిస్థితుల) సవరణ బిల్లు-2011 కూడా పెండింగ్‌లో ఉంది.యుపిఎ-2లో ప్రవేశపెట్టిన ఇతర పెండింగ్ బిల్లుల్లో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంబంధిత చట్టాలు (సవరణ) బిల్లు-2013, ఉపాధి మార్పిడి సవరణ బిల్లు-2013, పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్ వ్యవస్థీకరణ (మూడో) బిల్లు-2013 ఉన్నాయి.న్డిఏ పాలనలో ప్రవేశపెట్టిన పెండింగ్ బిల్లుల్లో అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాంలలో స్వయం ప్రతిపత్తి మండళ్ల ఆర్థిక, కార్యనిర్వాహక అధికారాలను పెంచడంతో ఈశాన్య ప్రాంతంలో గిరిజన స్వయం ప్రతిపత్తిని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన బిల్లు. ప్రవాస భారతీయుల వివా హ నమోదు బిల్లు-2019 వంటి బిల్లులు ఉన్నాయి. తాజాగా ది పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ బిల్లు-2020 పెండింగ్‌లో ఉంది.

# 26 నుంచి ఫిబ్రవరి 1 వరకు విశాఖ ఉత్సవ్

## లోగో, టీ షర్ట్, ఈవెంట్ బ్రోచర్స్ లాంచ్ చేసిన అనిత

విశాఖపట్నం, **జనవరి20 (జర్నలిస్ట్ వార్త):**
విశాఖపట్నం ప్రజలకు, ఎన్డీఏ కూటమికి అవినాభావ సంబంధం ఉందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. హెల్దీ, వెల్తీ, హ్యాపీనే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో భిన్న వాతావరణం ఉంటుందని తెలిపారు. అనకాపల్లి జిల్లా వైభవం చాలా గొప్పదని చెప్పుకొచ్చారు. ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కర్టెన్ రైజ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో లోగో, టీ షర్ట్, ఈవెంట్ బ్రోచర్స్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అనిత, కందుల దుర్గేశ్, కొల్లు రవీంద్ర, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి ఎంపీ, ఎమ్మెల్యేలు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత ప్రసంగించారు. ఏకకాలంలో విశాఖపట్నం, అనకాపల్లిలో ఈ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగరం నుంచి శిఖరం వరకు టైటిల్‌తో.. ఇండియాస్ బి÷-గగెస్ట్ బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనకాపల్లి జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వివరించారు. ఏటికొప్పాక బొమ్మలు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయని వివరించారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని హోంమంత్రి అనిత సూచించారు. మూడు జిల్లాల్లో విశాఖ ఉత్సవ్‌ను అద్భుతంగా డిజైన్ చేశారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి రోజులు ఉన్నాయని తెలిపారు. విశాఖలో యోగా డే గిన్నిస్




రికార్డ్ సాధించిందని వెల్లడించారు. విశాఖ ఉత్సవ్ గ్రాండ్ సక్సెస్ అవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తాగితే అరుకు కాఫీ తాగాలి, తింటే అనకాపల్లి బెల్లం తినాలని.. చూస్తే విశాఖ ఉత్సవ్‌ను చూడాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అరకు అందాలను మరింత అందంగా చూపించేలానే ప్రయత్నంతో విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ ఉత్సవ్‌ను మూడు జిల్లాల ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. విశాఖ ఉత్సవ్‌ను దేశంలోనే పెద్ద బీచ్ ఫెస్టివల్‌గా బ్రాండింగ్ చేస్తున్నామని టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. సంక్రాంతి ఘనంగా చేసుకున్నామని అన్నారు. విశాఖ ఉత్సవ్ ఘనంగా నిర్వహించుకోవడానికి అందరూ సహకరించాలని కోరారు. విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించాలని సూచించారు. స్థానికంగా ఉన్న వంటకాలను విశాఖ ఉత్సవ్‌లో ప్రోత్సహించాలని పల్లా శ్రీనివాసరావు కోరారు

# రాయితీ పై రైతులకు వ్యవసాయ పరికరాలు

## -మండల వ్యవసాయ అధికారి వీరభద్రం



**రాయపర్తి/జనవరి 20(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రాయితీ పై రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను అందిస్తుందని మండల వ్యసాయాధికారి గుమ్మడి వీరభద్రం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో ఏఈఓ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం,పట్టా దారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, పాస్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్,ట్రాక్టర్ ఆర్ సి కార్డ్ జిరాక్స్ లతో ఈనెల 24 లోపు మండల వ్యయసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ , జనరల్ రైతులు మాత్రమె అర్హులు. ఎస్సీ ,ఎస్టీ రైతులకి 50% రాయతి జనరల్ రైతులకి 40% రాయితీని లభిస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పరీక్షల ఒత్తిడి నిర్వహణతో ఉత్తమ ఫలితాలు

## విద్యార్థులకు డాక్టర్ ప్రహసిత్ కెరీర్ మార్గదర్శనం






**భీమదేవరపల్లి/జనవరి20 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పీవీ రంగారావు బాలికల గురుకులంలో విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి నిర్వహణపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రహసిత్ కెరీర్ మార్గదర్శకత్వంపై కౌన్సెలింగ్ అందించారు. పరీక్షల సమయంలో ఎంతసేపు నిద్రపోవాలి, ఎలాంటి ఆహారం తీసుకోవాలి, చదివిన విషయాలు గుర్తుంచుకునేందుకు ఉపయోగపడే చిట్కాలు వివరించారు. పరీక్షలో ప్రశాంతంగా మంచి ప్రదర్శన ఎలా చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఒత్తిడి తగ్గించుకునేందుకు శ్వాస వ్యాయామాలు చేయించారు. మంచి మార్కులు సాధించాలంటే శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం రెండు సమానంగా ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా టెలీ మానస్ 14416 మానసిక ఆరోగ్య సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# జాతీయగీతాలపనకు నిరాకరణ

## తమిళ అసెంబ్లీ నుంచి నిష్క్రమించిన గవర్నర్

చెన్నై **జనవరి20 (జర్నలిస్ట్ వార్త)::** తమిళనాడు శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్.ఎన్.రవి నిష్క్రమించారు. ఈ ఏడాది శాసనసభ తొలి సమావేశం మంగళవారం ప్రారంభం కాగా తన ప్రసంగాన్ని చదవకుండానే ఆయన వాకౌట్ చేశారు. తమిళతల్లి ప్రార్థనా గీతం తర్వాత జాతీయగీతం ఆలపించాలని సభాపతిని గవర్నర్ కోరగా అందుకు నిరాకరించడంతో ఆయన వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అన్ని శాసనసభల్లోనూ గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయగీతాన్ని పాడతారని, ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని కోరినా ఉద్దేశపూర్వకంగానే నిరాకరించారని లోక్‌భవన్ వెల్లడించింది.

# వరుస ఎన్నికలతో ఖజానాపై భారం !

**జనవరి20 (జర్నలిస్ట్ వార్త):**
ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల పక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ




జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల పక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న
ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తులో ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లోనూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయటపడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.